# 3

# "మంచిగా ఆరంభిస్తే సగం జరిగించినట్టే"

"మంచిగా ఆరంభిస్తే సగం జరిగించినట్టే" అనే సూక్తిని అరిస్టాటల్ అనే తత్వశాస్త్రవేత్త (384–322 క్రీ.పూ.) లిఖించాడు.[1] జీవితంలోని అనేక పనుల విషయంలో ఈ మాటలు నిజమైయుంటాయి; ప్రకటన స్టడీ విషయంలో యిది రెండంతలు నిజమైయుంటుంది. రాకెట్టును పేల్చినప్పుడు, అది వెళ్లే సమయంలో కొన్ని డిగ్రీలు తేడాతో ఉంటే, అది తిరిగి నేలమీద దిగేటప్పుడు వేల మైళ్ళ వ్యత్యాసం ఉంటుందని నేను విన్నాను. ప్రకటన గ్రంథపు స్టడీని సరిగ్గా ఆరంభించితే నీవు గురి మీదికే వచ్చి చేరుకుంటావు. తప్పుడు స్థానంనుండి ఆరంభించితే, వింతైన ఊహలలోనికి వచ్చేస్తావు.

ప్రకటన గ్రంథ పఠనలో మనం ఏ విధానాన్ని తీసికొంటామో అనేదాన్ని గూర్చిన పాఠమిది. ఇంతకంటే ముఖ్యమైన పూర్వగాధ పాఠం వేరొకటి లేదు. ఒక వ్యక్తి దాన్ని ఏ విధంగా సంధిస్తాడో దానిపై ఆ గ్రంథంలోని దాదాపు ప్రతి వివరణ ఆధారపడి ఉంది. మనం మంచిగా ప్రారంభించడం తప్పనిసరియై ఉంటుంది.

బైబిలు దైవప్రేరేపితమని అక్షరార్థంగా నమ్మేవారు ప్రకటనకు[2] నాలుగు మార్గాలను తీసికొంటారు. లెక్కలేనన్ని తేడాలు, జోడింపులు ఉన్నాయి, కాని నాలుగు ప్రాథమిక విధానాలు (మార్గాలు). ఈ తేడాలకు వ్యాఖ్యాన కర్తలు క్రొత్త పేర్లు కనిపెడుతూ తికమక చేస్తుంటారు, కాని అన్ని కాకపోయినా – అధికమైనవాటిని – నాలుగు ప్రధాన అంశాల క్రింద పోగుచేయవచ్చు. ఈ నాలుగు విధానాలను సర్వేచేసి, వాటి బలము, బలహీనతలను నేను చూపుతాను. అప్పుడు, ముగించక ముందు ఈ వరుసలో ఏ విధానాన్ని అవలంభిస్తామో నేను వివరిస్తా.

ప్రతి విధానాన్ని మనం పరిశీలించేటప్పుడు, ప్రకటనను వ్యాఖ్యానించడానికి రెండు అవసరమైన సూత్రాలను మనస్సులో ఉంచుకోవాలి:

(1) *వ్రాసినప్పుడు గ్రంథానికి అర్థమనేది ఉండాలి.* "త్వరలో సంభవింపనైయున్న" సంగతులను ప్రభువైన యేసు బయలుపరచుతున్నారు (1:1). (గ్రంథం మాట్లాడే సంగతులకు) "సమయము సమీపించియున్నది" (1:3) అని యోహాను అన్నాడు. బాధింపబడుతున్న క్రైస్తవులకు ఆదరణనిచ్చి నమ్మకంగా ఉండునట్లు వారిని ప్రోత్సహించడానికి ఈ గ్రంథం వ్రాయబడియుంది. గనుక, "ఈ విధానం ప్రకారం ప్రకటనను వ్యాఖ్యానించినట్టయితే, మొదటి శతాబ్దంలో హింసకు గురి అయిన క్రైస్తవులకు దీని అర్థం ఏమైయుంటుంది?" అని మన పఠనంలో తరచుగా అడుగుతూ ఉంటాం.

(2) ఆ గ్రంథానికి నేడు అర్థముండాలి. సర్వకాలికంగా దాని సందేశం సార్వత్రికంగా నిలిచేదై ఉండాలి: "ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు" (1:3) అనే దీవెన ఉచ్చరింపబడింది. చెవిగల ప్రతివ్యక్తి "**ఆత్మ** సంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక" (2:7) అని ఉంది. గ్రంథం యొక్క ముగింపులో ప్రత్యేకమైన గద్దింపు యివ్వబడింది. "ఈ ప్రవచన గ్రంథ వాక్యములు వినే ప్రతివానికి" (22:18). ఈ విధంగా, మన పఠనంలోని ప్రతి భాగంలోను, "ప్రకటనను ఈలాగున వ్యాఖ్యానించినట్టయితే ఈ కాలంలో జీవిస్తున్న మనకు దాని అర్థం ఏమైయుంటుంది?" అని కూడ మనం అడుగుతూ ఉండాలి.

## భవిష్యత్ కాల విధానం
## (ఫ్యూచర్‌స్టిక్ అప్రోచ్)

**ఈ విధానం యొక్క నిర్వచనం**

భవిష్యత్ కాల విధానం యొక్క భావన ఏమంటే – ప్రకటన గ్రంథంలోని ఎక్కువ భాగం గ్రంథం వ్రాయబడిన సమయానికి దూరమైన భవిష్యత్తులో జరుగబోయే సంభవాలను గూర్చి తెలిపేది – అని.[3] ప్రత్యేకించి, క్రీస్తు రెండవ రాకడకు[4] వెనువెంట వచ్చే సంభవాలను గూర్చి ఈ గ్రంథం చెప్పుతుందనేది ఈ విధానం. దీన్ని కొన్నిసార్లు "ఎస్కోటలాజికల్" దృక్పథం అని కూడా పిలుస్తారు.[5]

భవిష్యత్ కాల విధానంలో మార్పులున్నాయి, కాని వేదికను అనేక సంవత్సరాలుగా పట్టుకున్నదానిలో *premillennialism* ఒకటి. "Pre" = "ముందు," "millennialism" = వెయ్యి సంవత్సరాల కాలం. యేసు తన వెయ్యేండ్ల పరిపాలనకు ముందు వస్తాడని దీని భావం. ప్రత్యేకించి, యేసు భూమిమీదికి వచ్చి యెరూషలేము పట్టణంలో వెయ్యి సంవత్సరాలు పాలిస్తాడని ఎక్కువమంది ప్రిమిలేనియనిస్టులు నమ్ముతారు.[6] ఈ భావన ప్రకారం, ఆ వెయ్యేండ్ల తరువాత న్యాయ తీర్పు జరుగుతుంది, అప్పుడు జనులు పరలోకానికో నరకానికో పంపబడతారు.[7]

ఈ భావన ప్రకటన వ్యాఖ్యానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందోననేదే మన ప్రాథమిక అక్కర. అనేక వివరాలకు సంబంధించి ప్రిమిలేనియలిస్టులు తమలో తాము అంగీకారానికి రారు. అయితే (కొన్ని మార్పులతో) ఈ పాఠం ఆఖరలో ఉన్న చార్టులోని జనరల్ అవుట్‌లైన్ను ఎక్కువమంది అనుసరిస్తారు. (ఇది తప్పని దానిమీద నేను గీతకొట్టాను గమనించు.) చార్టు వివరణ కొనసాగుతుంది ప్రకటన గ్రంథ వ్యాఖ్యానానికి ప్రిమిలేనియస్టుల అవుట్‌లైనులో గీత క్రింద గీచిన మాటలమీద దృష్టి ఉంచు.

*"క్రీస్తును యూదులు నిరాకరించుట."* భూసంబంధమైన రాజ్యాన్ని స్థాపించడానికి యేసు వచ్చినట్టు ఎక్కువమంది ప్రిమిలేనియేనిస్టులు ఉపదేశిస్తారు, కాని జాతీయ రాజ్యంగా యూదులు ఆయనను నిరాకరించినందున అలా చేయలేకపోయాడట. గనుక రాజ్యం కొరకైన యేసు ప్లానులు పోస్టుఫోను చేయబడినట్టు వారు నమ్ముతారు. ఈ భావన

ప్రకారం నల్లటి తిన్నని గీత చార్టుకు అడ్డంగా పోయినవి ప్రవచన రూపమైన దేవుని సంకల్పాలను, ఉద్దేశాలను సూచిస్తున్నాయి.

*"సంఘ యుగము."* యేసు తన రాజ్యాన్ని స్థాపించలేక పోయినందున, రాజ్యము స్థాపించబడేవరకు తాత్కలికపు ఏర్పాటుగా సంఘాన్ని స్థాపించాడు (ప్రిమిలేనియనిష్టుకు సంఘానికి రాజ్యానికి మధ్య వ్యత్యాసాన్ని చేస్తారు). "సంఘ యుగము" దేవుని ప్రవచనపు ప్లాన్లు, ఉద్దేశాలు తాత్కాలికంగా ఆటంకపరచబడ్డాయని సూచిస్తాయి.

*అధ్యాయాలు 1-3: సంఘం ఉనికిలోనున్న దాదాపు రెండువేల సంవత్సరాల సమాచారాన్ని తెలుపుతున్నట్లు ప్రిమిలేనియన్లు నమ్ముతారు.*[8]

*"క్రీస్తును యూదులు అంగీకరించుట."* ఏదో యొక సమయమందు, యూదులందరు యేసును తమ మెస్సీయాగా అంగీకరిస్తారని వారు ప్రవచిస్తారు, మరియు దేవుని "ప్రవచనపు లెక్కింపు" తిరిగి ప్రారంభమౌతుంది.

*"మహాదానందం మరియు శ్రమలు (7 ఏండ్లు)."* ఆ పదేండ్ల కాలంలో యూదుల అంగీకారము పైకి లేస్తుంది. విశ్వాసులకు యిది మహాదానంద కాలము,[9] యేసును ఆకాశంలో ఎదుర్కొనడానికి విశ్వాసులు లేపబడతారు. విశ్వాసులు వెడలిపోయిన పిమ్మట, భూమిమీద ఏడేండ్ల శ్రమకాలము ఆరంభమౌతుందని వారంటారు. యేసూ ఆయన అనుచరులూ ఆకాశంలో హాయిగా ఉంటే, క్రిందనున్న భూమిమీద అవ్యక్త స్థితి నెలకొనియుంటుందట.

*4-19 అధ్యాయాలు: 4-19 అధ్యాయాలవరకు ఏడేండ్ల కాలంలోని వివరాలు యిస్తాయని, (6-19 అధ్యాయాలు) అందులో ఎక్కువ భాగం శ్రమలను గూర్చి చెప్పుతుందని వారు నమ్ముతారు.*

సి

*"యేసు భూమిమీద పాలన (1,000 ఏండ్లు)."* ఈ ఏడేండ్ల అంతంలో, యేసు భూమిమీదికి దిగివచ్చి, తన శత్రువులను ఓడించి, భూసంబంధమైన రాజ్యాన్ని ఏర్పాటు చేసికొంటాడని వారంటారు. యెరూషలేము పట్టణంలో భూసంబంధమైన సింహాసనం మీద కూర్చుండి వెయ్యేండ్లు పాలిస్తాడని వారు ఎదురు చూస్తారు.

*"కొద్ది కాలం."* ఈ వెయ్యేండ్ల అనంతరం తన బలీయమైన సైన్యాన్ని సమకూర్చు కొనడానికి సాతానుకు కొంత సమయం యివ్వబడుతుందని వారు నమ్ముతారు. ఈ "కొద్ది కాలానికి" అంతంలో, మహా సంగ్రామంలో సాతానునీ, దుష్ట శక్తులనన్నిటినీ యేసు ఓడిస్తాడు.

*"తీర్పు."* ప్రిమిలేనియన్ల ప్రకారం, యేసు, సాతానుల యుద్ధానంతరం తీర్పు దినం ఆరంభమౌతుంది.

*అధ్యాయం 20: వెయ్యేండ్ల పరిపాలన, "కొద్ది కాలము," "తీర్పు దినం" అనువాటిని ప్రకటన 20వ అధ్యాయం చెప్పుతున్నట్లు వారు నమ్ముతారు.*

*"నిత్యత్వం."* తీర్పు దినం తరువాత నీతిమంతులు పరలోకంలోను, అనీతిమంతులు నరకంలోను ఉండే నిత్యత్వం ఆరంభమగుతుందట.

*21; 22 అధ్యాయాలు: నీతిమంతులు నిత్యత్వం నివసించే పరలోకాన్ని గూర్చి ప్రకటన 21, 22 చెప్పుతాయని వారు నమ్ముతారు.*

ఈ వర్ణనలో బైబిలు బోధను ఎరిగినవారికి అనేక తప్పులు కన్పిస్తాయి. ఏదియేలాగున్నా, ప్రస్తుతానికి, విధానంలోని తప్పులమీదనే మన దృష్టి నిలుపుదాం. దీన్నిగూర్చి ఆలోచించు: 1–3 అధ్యాయాలు దాదాపు 2000 సంవత్సరాలను, 16 అధ్యాయాలు 7 సంవత్సరాల వివరాలనే యిస్తూ, ఒక అధ్యాయంలోపే 1000 సంవత్సరాల సమాచారం యిస్తుందట! అనేకమంది ప్రిమిలేనియనిస్టులకు ఏడేండ్ల కాలంలో భూమిమీద అవ్యక్త స్థితిని ప్రాథమికంగా వర్ణించే గ్రంథమే ప్రకటన గ్రంథం అంటారు.

సంవత్సరాలలో, భవిష్యత్ కాల విధానాన్ని వ్యాపింప చేయడానికి ప్రధానమైన సాధనం Scofield Reference Bible.[10] *The Late Great Planet Earth* by Hal Lindsey ఈ విధానానికి ప్రజాదరణ చేకూర్చింది.[112]

## ఈ విధానం యొక్క "పటుత్వం"

"పటుత్వం" అనే మాట నేను కొటేషన్‌లో పెట్టడంవలన ఈ భవిష్యత్ భావన సమస్యలతో కూడినదైయుంది అని తెలపడానికే. ఇది జనులలో వ్యాప్తిచెందియున్న భావన; నేటి హెడ్‌లైన్సును బైబిల్లో స్పష్టంగా లేని లేఖన భాగాలతో వర్తింపజేస్తూ కుతూహలాన్ని చూపుతుంది. ఈ విధానంలో నేటికి సందేశమున్నట్టు చెప్పబడింది: "మారుమనస్సు పొందు! యేసు త్వరగా రానైయున్నాడు!" అంటు మతశాఖల ఉపదేశకులు ఎక్కువగా ప్రసంగిస్తారు.

"ప్రకటనను వారు అక్షరార్థంగా" తీసికొంటున్నందున ప్యూచరిస్టుల నమ్మకం బలమైనదిగా ఉందట. గ్రంథంలోని కొన్ని ఏరుకున్న భాగాలను మనలో అనేకులకంటె ఎక్కువ అక్షరార్థంగా తీసికొంటారనేది నిజం; ప్రకటన 20లోని "వెయ్యి సంవత్సరాలు" దీనికి ప్రధానమైన ఉదాహరణ. ఏదియేలాగున్నా, నాకు కొన్ని ప్రశ్నలున్నాయి: అలంకార భాషను అక్షరార్థంగా వ్యాఖ్యానించడం బలమునకు సూచనయా లేక వ్యాఖ్యానించేవాని నేర్పు బలహీనమైనదనుటకు సూచనయా? మరల, గురుతుల భాషమీద తన థెయోలాజికల్ పొజిషన్ను కనుగొనవలసిన అవసరమున్నప్పుడు, అతని స్థితి బలమునకు సూచనయా, లేక తన బలహీనమైన స్థితికి సూచనయా?

అపొకలిప్టిక్ సాహిత్యం యొక్క లక్షణం *గురుతుల* ద్వారా ఉపదేశించడమని గుర్తుపెట్టుకో. అలంకార భాష, అందులో గురుతులు భాషను వ్యాఖ్యానించడానికి సూత్రం "అక్షరార్థంగా" చెప్పకుండడమే. కాని ప్రకృతి సిద్ధంగా ట్రీట్‌చేయ ప్రయత్నించు, మరో మాటలో చెప్పాలంటే–దాన్ని అలంకార భాషగా ట్రీట్ చేయి. "నేనే ద్వారమును" (యోహాను 10:9) అని యేసు అన్నప్పుడు, ఆయన ప్రతిపాదనను మనం అక్షరార్థ*ంగా* తీసికోము. అంటే, ఆయన ద్వారబంధానికి తగిలింపబడినట్టు మనం నమ్మం కాని ఆయన మాటలను సహజ*ంగా* తీసికొంటాం. రక్షణలో ప్రవేశించడానికి ఆయన మాత్రమే సాధనమై యున్నాడని నొక్కి పలకడానికి ఉపయోగింపబడిన అలంకార భాషయని మనం గుర్తిస్తాం.

## ఈ విధానంలోని బలహీనతలు

ప్రకటన గ్రంథాన్ని సమంగా చూడలేని దృష్టి ప్యూచరిజంలోని బలహీనతలలో ఒకటైయుంది. ఏడు సంవత్సరాల కాలాన్ని గూర్చి తెలుపడానికి ప్రకటనలో ఎక్కువ

భాగం వ్రాయబడిందని ప్రకటించే విధానం గూర్చి మనం సందేహాస్పదంగా ఉండాలి.

దీనికి ఉన్న మరో బలహీనత "Bruce Metzger" పిలిచినట్లు "wooden literalism"పై ఆధారపడడం.[12] గురుతులయొక్క భావాన్ని తరుచుగా లేఖనమే వివరిస్తుంది (1:20; 4:5; 5:6, 8; 12:3, 9; 17:9, 12, 15, 18; 19:8; 20:14), మొత్తం కాకపోయినా, ఆ గ్రంథంలోని ఎక్కువ భాగమును అక్షరార్థంగా తీసికోకూడదని ఈ మేరకైనా గుర్తించు.

ఈ సంగతులు త్వరలో సంభవించనైయున్నవని యోహాను చేసిన ప్రతిపాదనతో సానుకూల్యత లేకపోవడమే ఈ పద్ధతి యొక్క ప్రధానమైన బలహీనత. "యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు త్వరలో సంభవింపనైయున్నవి" (1:1). "must" అనే మాట *dei* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది, "ఎవరిని నిర్దేశింపని గ్రీకు క్రియా వాచకం నైతిక అవశ్యకతతో కూడినది."[13] "తాను యెరూషలేమునకు వెళ్లి ... అనేక హింసలు పొంది ... మూడవ దినమున లేచుట అగత్యమని" యేసు చెప్పినప్పుడు ఈ పదాన్ని ఆయన ఉపయోగించారు (మత్తయి 16:21). "త్వరలో" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి అర్థం కూడ అలాటిదే. "నా యొద్దకు త్వరగా వచ్చుటకు ప్రయత్నము చేయుము" అని పౌలు తిమోతికి వ్రాసినప్పుడు కూడ యిదే పదం ఉపయోగించబడింది (2 తిమోతి 4:9). వేల సంవత్సరాలు భవిష్యత్తు కాలంలో సంభవింపనైయున్నవాటిని తెలుపుటకు ప్రకటన ప్రాథమికంగా వ్రాయబడలేదు.

ప్రధానమైన బలహీనత దాని వ్యాఖ్యానం మొదటి శతాబ్దంలో హింసింపబడుతున్న క్రైస్తవులకు సందేశం లేనిదైయుంటుంది. నీవు భయంకరమైన బాధలో ఉన్నావు, "నీకు బాధగా ఉందని నాకు తెలుసు యిక వెయ్యి సంవత్సరాల తరువాత, దేవుడు సమస్తము చక్కదిద్దగలడని నీవు తెలిసికోగోరుతున్నానని" నీ స్నేహితుడు నీకు చెప్పాడని ఊహించు. అది నీకు ఆదరణ కలిగిస్తుందా? "అది గొప్పయే, కాని నాకు యిప్పుడు సహాయం కావాలి" అని నీవు బదులిచ్చేలా శోధింపబడవచ్చు.

ఈ విధానంలో ఉండే ఘోరమైన బలహీనత ఏమంటే – దాని ప్రాథమిక సూత్రాలు స్పష్టమైన బైబిలు ఉపదేశంతో సంఘర్షణ పడతాయి. ఉదాహరణకు, ఈ విధానం ప్రభువు తన స్వరక్తంతో సంపాదించిన సంఘాన్ని తేలికగా చూస్తుంది (అపొ. 20:28). వెయ్యేండ్ల పరిపాలనావాదుల ప్రకారం, యేసు యూదులచే అంగీకరింపబడియుండి నట్టయితే, తన "తొలి రాకలోనే" ఆయన భూమిమీద తన రాజ్యాన్ని స్థాపించియుండేవాడే, సంఘమనేది ఎన్నడూ లేకుండ పోయి ఉండేదే[14] అది నిజం కాదు. ఎందుకంటె, సంఘము దేవుని అనాది సంకల్పంలో ప్రధానమైన భాగమైయుంది (ఎఫెసీ. 3:10, 11, 21).

ఈ వరసలోని ఉద్దేశం వెయ్యేండ్ల పరిపాలనను తప్పని నిరూపించడం కాదు.[15] గాని ప్రకటనను గూర్చిన ఊహ అంతా వెయ్యేండ్ల చర్చకు ఆధారమైనదే. ఆ హేతువుచేత – భవిష్యత్ కాల పద్ధతి బహుగా వ్యాపకమైనదైనందున – దీని బలహీనతలను నేను అప్పుడప్పుడు సూచిస్తాను.

# కొనసాగుతున్న చారిత్రక విధానం
# (కన్టిన్యువస్ - హిస్టారిక్ల్ అప్రోచ్)

## ఈ విధానానికి నిర్వచనం

మొదటి శతాబ్దంనుండి లోకాంతంవరకు గల చరిత్ర వివరాల బ్లూ ప్రింటును ప్రకటన గ్రంథం యిస్తుందని ఈ విధానం అంటుంది.

> ఈ భావాన్ని చేపట్టేవారు పెంతెకొస్తునుండి కాలాంతంవరకు సంఘ సంభవాల గురుతుల పటాలుగా ప్రకటనను చూస్తారు. నిజమైన యుద్ధాలు (టూర్స్ యుద్ధాలు), ఉద్యమాలు (మహమ్మదీయ మతం, ప్రొటెస్టాంట్ సంస్కరణ), వ్యక్తులు (నెపోలియన్, పోపు, హిట్లర్), లేక సంఘటనలు (కాన్‌స్టాంటైన్ యొక్క సహనపు శాసనం) ఈ గ్రంథంలో సూచించ బడినవని నమ్ముతారు.[16]

ఈ పద్ధతిని క్రోనలాజికల్ వ్యూ అని, చరిత్ర – అవుట్‌లైన్ విధానమని, వ్యాఖ్యానానికి చరిత్ర పద్ధతియని కూడ పిలుస్తారు.[17]

కొనసాగుతున్న చరిత్ర విధానం ప్రొటెస్‌టెన్ట్‌వారి మధ్య వ్యాప్తిలో ఉంది. కొన్ని దశాబ్దాల క్రిందటివరకు, అధికమైన ప్రొటెస్‌టెన్ట్ వ్యాఖ్యానకర్తలు ఈ పద్ధతిని చేపట్టారు. ప్రత్యేకమైన దృష్టి రోమన్ కథోలిక్ మతంమీదను మరి విశేషించి పోపుమీదను వారు నిలిపారు. Albert Barnes, Adam Clarke అనే వ్యాఖ్యానకర్తలు ఈ పద్ధతిని పలుకుబడి పంథాలో ఉపయోగించారు[18] John T. Hinds ఎక్కువగా Barnes విధానాన్ని తన కామెంటరీలో ఉపయోగించాడు. క్రొత్త నిబంధనపై Gospel Advocate వ్యాఖ్యాన వరుసలో భాగంగా ప్రకటనపై ఈ పంథాను వాడారు.[19]

## ఈ విధానంలోని పటుత్వం

కథోలిసిజంను వ్యతిరేకించడానికి ఈ ఆలోచనా తీరు ప్రత్యేకంగా పనిచేస్తుంది. ప్రకటన దర్శనాలతో పశ్చిమ ఐరోపా చరిత్రను సమాంతరపు టయింటేబుల్స్‌గా వ్యాఖ్యానకర్తలు ఎంత చాతుర్యంగా రూపించారో చూడడం చాలా ఆకర్షించేదిగా ఉంటుంది. ఈ విధానంలోని బలమేమంటే, నేటికి దీనిలో సందేశముంది: "చరిత్ర యావత్తు దేవుని వశంలో ఉంది." సాధారణంగా, చెప్పాలంటే భవిష్యత్కాల విధానంలో ఉన్న అడ్డంకులు ఇందులో లేవు.

## ఈ విధానంలోని బలహీనతలు

ఈ భావన ఎంతో ఎక్కువ ఊహలతోను, సబ్‌జెక్ట్విటీతో ఉంది. సంఘ చరిత్రలో కొన్ని శతాబ్దాలు దాటిన మీదట, వ్యాఖ్యానాలు బహుగా తేడాలు వస్తాయి.[20] ఒక దర్శనము మార్టిన్ లూథరును, సంస్కరణను సూచిస్తుందని ఒక రచయిత అంటే, ప్రింటింగ్ ప్రెస్‌ను పెట్టడమని మరియొక రచయిత దాన్ని సూచిస్తాడు.

దానికి సంబంధించిన బలహీనత ఏమంటే, వ్యాఖ్యాన కర్తలు యిష్టానుసారంగా పశ్చిమ ఐరోపా సంఘటనల మీద కేంద్రీకృతం చేశారు, సువార్త వెళ్లిన యితర స్థలాలను ఎక్కువగా అలక్ష్యం చేశారు. తప్పక, దేవుడు లోకమంతటిపై అక్కర కలిగియున్నాడు.

క్రీస్తు రాకడను గూర్చిన సమయాన్ని నిర్ణయించేవారగునట్లు ఈ కన్టిన్యువస్-హిస్టారిక్ల్ వ్యాఖ్యానకర్తలు ఉపయోగించే పద్ధతి తోడ్పడటమే యిందులోని ఒక దురదృష్టకరమైన బలహీనత. వారు సాధారణంగా, "ఒక దినాన్ని = ఒక సంవత్సరంగా" ఊహిస్తారు (ప్రకటన గ్రంథానికి సంబంధించి, అది అధికారమివ్వబడని ఊహ).[21] క్రీస్తు రాకడకు ఖచ్చితమైన సమయాన్ని చెప్ప ప్రయత్నించేవారు "ఒక దినం = ఒక సంవత్సరమనే" భావంతో ఉంటారు. వారు కాల ప్రమాణాల ప్రకారం క్రీస్తు ప్రత్యక్షం కాకపోవడంతో, వారు అబద్ధ ప్రవక్తలైనట్టు తేలిపోయారు. క్రీస్తు ప్రభువు రెండవ రాకడను గూర్చి ఏ నరుడును ఎరుగలేడు (మత్తయి 24:36; 1 థెస్స. 5:4; 2 పేతురు 3:10; ప్రకటన 3:3; 16:15).

ప్రకటనలోని ఎక్కువ సంభవాలు మొదటి శతాబ్దంనుండి బహు దూరంగా తొలిగించడమే ఈ పద్ధతిలోని తీవ్రమైన బలహీనత. "ఈ సంగతులు త్వరలో సంభవింపనై యున్నవి" అని గ్రంథం అంటుంది (1:1) మరియు "సమయము సమీపించియున్నది" అని యోహాను తెలియజేశాడు (1:3).

యుగాంతంవరకు ఒకదాని తరువాత ఒకటి కాలక్రమంలో దర్శనాలను సాధారణంగా చూడడమనేది ఈ పద్ధతిలోని మరో బలహీనత. ప్రకటనలోని ఆయా స్థలాల్లో యిది సమస్యలను చూపుతుంది. ఉదాహరణకు, గ్రంథంలో సగం అయిపోయిన తరువాత, 12వ అధ్యాయం క్రీస్తు జననాన్ని చిత్రిస్తుంది.[22]

చెప్పవచ్చే బలహీనత ఏమంటే, ఈ వ్యాఖ్యానమే సరియైనదైతే, మొదటి శతాబ్దపు క్రైస్తవులకు వారు అనుభవించే హింసలలో ఆదరణ ఎక్కువ లేనిదై యుంటుంది. ఆ గ్రంథం వారికి పరిష్కారంలేని చిక్కు ముడిగా ఉండిపోయేదే. భవిష్యత్ చరిత్రకు సంబంధించిన ప్రవచనాలను వారు చదివి గ్రహించగలిగినా, వారికి తక్షణ ప్రయోజనం బహు తక్కువగా ఉంటుంది. శిరచ్ఛేదనం చేయబడబోయే మార్గంలోని క్రైస్తవునికి, "సంఘం భ్రష్టత్వం కాబోతుంది, నమ్మకముగా ఉన్నవారు చిట్టచివరకు జయించుతారు" అని చెప్పుతున్నట్టు ఊహించు. తన్ను చంపబోయేవారిని ఎదుర్కొనడానికి అది అతనికి శక్తిని ప్రసాదిస్తుందా?

ఈ పద్ధతిలో దారుణమైన బలహీనత ఏమంటే - దాదాపుగా సార్వత్రికమైన విన్నపం (అప్పీలు) లేనిదై మచ్చతో (లోపంతో) మిగిలిపోతుంది - క్రీస్తు రాకడకు అది ఎంత కాలం ముందో మనకు తెలియదు. కొనసాగే చరిత్ర విధానపు వ్యాఖ్యాన కర్తలు గ్రంథంయొక్క చివరి సంఘటనలు తమ దినాలకే వర్తింపజేస్తారు; లేనట్టయితే, అనేక దర్శనాలు వివరింప వల్లపడదు. చరిత్రలో ప్రాముఖ్యమైన సంగతులు చోటు చేసికొన్నప్పుడు, వారి కాలప్రమాణ పట్టికలు రివైజ్ చేస్తూనే ఉండవలసియుంటుంది. దీన్నిగూర్చి యోచించు: యింకా నాలుగు వేల సంవత్సరాలవరకు క్రీస్తు రాకుంటే ఏమి జరుగుతుంది? అంటే దాని అర్థం ప్రకటనలో మూడవ వంతు మాత్రమే నెరవేరినట్టు లెక్క అవుతుంది. మరియు గ్రంథంలో మూడింట రెండు వంతులు మనం ఎక్కువగా చీకటిలో ఉన్నట్టే!

ఈ భావనకు సమర్పించుకున్నవారు కథోలిజంలోని తప్పుల విషయం అక్కర

చూపారనే వాస్తవాన్ని నేను అభినందిస్తాను, కాని ఆ దోషాలను ఎత్తి చూపడానికి బైబిల్లో శ్రేష్ఠమైన లేఖన భాగాలు ఉన్నాయి. "ప్రసంగ సంబంధమైన యుద్ధంకొరకు మనలను సన్నద్ధులుగా చేయడం"[23] ప్రకటన యొక్క ప్రధాన ఉద్దేశం కాదు, గాని బాధింపబడినవారిని ఆదరించుటయై ఉంది.

## ప్రెటరిస్ట్ (మార్గం) పద్ధతి

### ఈ పద్ధతికి నిర్వచనం

మూడవ పద్ధతి సహజంగా ప్రెటరిస్టు పద్ధతి అంటారు. "ప్రెటరిస్టు" అనేది లాటిన్ పదంనుండి వచ్చింది, దాని భావం – "మించి" లేక "గతించి."[24] ప్రకటన గ్రంథానికి సంబంధించి, ఆ గ్రంథం (అంతా కాకపోయినా) ఎక్కువ భాగం సంఘం యొక్క ఆరంభ శతాబ్దాలలో ఏమి సంభవించిందో తెలపడమే – మరో మాటల్లో చెప్పాలంటే – మన *గతంలో.*

ప్రెటరిస్టు విధానంలో తీవ్ర రూపపు పద్ధతి ఉపదేశించేదేమంటే – రచనాకాలంలో (లేదా దాని తరువాత కొద్ది కాలానికైనా గతంలో జరిగిన సంభవాలను గూర్చి): మెస్సీయా రాక, సంఘ స్థాపన, యెరూషలేము నాశనం, అనేవాటిని ఉదహరించవచ్చు. ఈ భావన ప్రకారం, ప్రకటన గ్రంథం క్రీస్తునందు దేవుని ఉద్దేశాలు నెరవేర్చబడినవాటి రివ్యూ మాత్రమే. అందువలన, దీనిని రివ్యూ పద్ధతి అని కూడ అంటారు. Foy E. Wallace Jr. ఈ భావనను బలంగా ప్రతిపాదిస్తాడు.[25] దీనిలో కొంత బలముంది, కాని ఎక్కువమంది క్రైస్తవులకు బాగుగా ఎరుకైన సమాచారాన్ని కేవలం రివ్యూ చేయడానికి యింతటి వింతైన విధానాన్ని (అపొకలిప్టిక్ సింబాలిజం) దేవుడు ఎందుకు ఉపయోగించుకోవాలి?

"క్రీ.శ. 70 సిద్ధాంతం" పట్ల వాదించేవారు వీటి తీర్మానాలలో కొన్నింటిని తమవిగా చేసికొంటారు.[26] ఈ తప్పుడు సిద్ధాంతం లోకంలోని అనేక భాగాల్లో సంఘాన్ని కలత పరచింది.

ఈ క్రింద రిమార్క్స్ ప్రామాణిక ప్రెటరిస్ట్ పద్ధతివైపు త్రిప్పబడ్డాయి. దీనిని సమకాలిక – చరిత్ర భావన అని కూడ పిలుస్తారు. సవరించబడిన ప్రెటరిస్టు విధానాన్ని J. W. Roberts ప్రకటన గ్రంథంపై తన వ్యాఖ్యానంలో ఉపయోగించాడు.[27]

### ఈ పద్ధతిలోని పటుత్వం

మొదటి శతాబ్దపు చారిత్రక పరిస్థితిలో ఈ పద్ధతి బలంగా నాటుకుపోవడం దీని బలంలో ఒకటి. బైబిలులోని అనేక రచనలను గూర్చిన మన గ్రహింపు, అది వ్రాయబడిన చరిత్ర కాలాలను తెలిసికొనడంవలన పెరుగుతుంది. ఈ పద్ధతిలోని మరో బలం ఏమంటే – మొదటి శతాబ్దంలోని క్రైస్తవులకు అందులో బలీయమైన సందేశముంది: "రోమా సామ్రాజ్యం జయింపజాలనిదిగా కన్పించవచ్చు, కాని దేవుడు యింకను దాన్ని తన వశంలోనే ఉంచుకున్నాడు, అంతంలో, రోము నాశనం చేయబడుతుంది మరియు నీవు స్థిరపరచబడతావు!"

### ఈ పద్ధతిలోని బలహీనతలు

ఖచ్చితంగా చెప్పాలంటే, ప్రెటరిస్టు భావన ప్రకటన గ్రంథంలోని ప్రతీదీ రోమా సామ్రాజ్య కాలంలో నెరవేర్చబడిందని అంటుంది. ఇది ప్రకటన గ్రంథాన్ని "మొదటి శతాబ్దానికి గాను రాసిన కరపత్రిక"[28] కంటె కొంత మిన్నగా కావిస్తుంది. ఈ భావనలో రెండు బలహీనతలు కనిపిస్తాయి. మొదట, ప్రకటన గ్రంథం ఈ కాలానికి పరిమితమైన కొంత సందేశాన్ని మాత్రమే యిస్తుంది. రెండు, "కడపటి సంగతులపై" ఆ గ్రంథంలోని ఉపదేశాన్ని ఈ భావన అలక్ష్యం చేస్తుంది.

భవిష్యత్ కాల పద్ధతివలె కాక, ప్రకటనకు ప్రెటరిస్టు పద్ధతి స్పష్టంగా ఉన్న లేఖన భాగాల ఉపదేశాన్ని ఉల్లంఘించదు. కొనసాగే చరిత్ర పద్ధతిలో యిమిడి ఉన్న బలహీనత వంటిది ప్రెటరిస్టు పద్ధతిలో లేదు: ఇది మాటిమాటికి రివైజ్ చేయనక్కర లేదు. ఈలాగున దీనిలో ఎక్కువ భాగం మెచ్చుకోదగినదే, అయితే నేటి[29] పాఠకులకు ప్రయోజనకరంగా ఉండడానికి దీనికి కొన్ని సవరింపులు అవసరం.

## గురుతుల విధానం (సింబాలిక్ అప్రోచ్)

### ఈ పద్ధతికి నిర్వచనం

గురుతుల విధానం అనేక పేర్లతో పిలువబడుతుంది, ఫిలాసఫీ–ఆఫ్–హిస్టరీ విధానం, డ్రమాటిక్ మెథడ్, ఐడియలిస్టు వ్యూ, ప్రొఫెటిక్–ప్రిన్సిపల్ సిస్టమ్, ది స్పిరిచ్యువల్ స్కూలు, ది టైమ్ లెస్ కాన్‌సెప్ట్. నేను "సింబాలిక్ అప్రోచ్" అనే పదాలను ఉపయోగిస్తా ఎందుకంటె ఈ విధానాన్ని గూర్చి నేను విన్నప్పుడు ఉపయోగింపబడిన పద్ధతి అదే. ఎక్కువ మంది రచయితలు దీన్ని సింబాలిక్ వ్యూ అనిగాని లేక ఫిలాసఫీ–ఆఫ్–హిస్టరీ స్కూల్ అని గాని సూచించారు.

ప్రతి యుగములోను మంచి చెడ్డలకు మధ్య జరిగే సంఘర్షణ, చివరిగా మంచి జయించడమనే దాన్ని గూర్చి సాంకేతిక చిహ్నముల రూపంలో ప్రకటన గ్రంథం మాట్లాడిందనే భావనను సింబాలిక్ అప్రోచ్‌వారు అంటారు. ప్రకటన యొక్క చారిత్రక పూర్వ చరిత్రలో అది అంత అవసరం లేనిదై ఉండవచ్చు. గ్రంథంలోని సంభవాలను, ప్రజలను, లేక స్థలాలను గుర్తించడానికి అది అంతగా ప్రయత్నించదు. దర్శనంలోని వివరాలకంటె దర్శనములు చెప్పదలచుకొన్న మొత్తం ఉద్దేశాన్ని ఈ పద్ధతి నొక్కి చెప్పుతుంది.

1956లో, Abilene Christian Collegeలో Frank Pack క్రింద నేను చదివిన ప్రాథమిక విధానం యిదే. ప్రకటనను నేను ప్రేమించేలా చేసింది ఈ పద్ధతే. William Hendriksen గారు వ్రాసిన *More Than Conquerors* అనేది మన టెక్స్ట్.[30] Hendriksen యొక్క అప్రోచ్ మాడిఫైడ్ సింబాలిక్ అప్రోచ్.[31] ఇది చారిత్రక పూర్వగాథను పూర్తిగా అలక్ష్యం చేయదు.[32] "ఇప్పుడు ప్రకటనను నేను కూడ ఒక విధంగా యిష్టపడుతున్నానని" నా విద్యార్థులలో ఒకరు చెప్పేలా చేసింది ఈ అప్రోచే.

### ఈ విధానంలోని పటుత్వం

వ్యాఖ్యాన విధానాలన్నిటిలో "బహు తక్కువ అపాయకరమైన" విధానం సింబాలిక్ అప్రోచ్: ఇది తక్కిన వ్యాఖ్యానాల్లో ఉన్న వెర్రి ఊహలను త్రోసివేస్తుంది. పైగా, శాశ్వత సూత్రాలను అది లక్ష్యముంచుతుంది గనుక, విధానాలన్నిటిలో యిది బహు ప్రాక్టికల్ అయ్యింది: ప్రకటన యొక్క పూర్వ చరిత్ర ఎవరికి తెలిసినా తెలియకపోయినా, అది యింకను సందేశం కలిగినదైయుంది – అటు మొదటి శతాబ్దానికిని యిటు నేటికిని (చాలినదైయుంది): "ప్రభువు ఏలుతున్నారు! ప్రభువునందు బలవంతులై యుండుడి! ఆయన కార్యం జయిస్తుంది!"

### ఈ విధానంలోని బలహీనతలు

ప్రకటన వ్రాయబడేటప్పుడు ఆత్మ సంబంధమైన, రాజకీయమైన పరిస్థితిపై నొక్కి పలకకపోవడమే క్లాసికల్ సింబాలిక్ అప్రోచ్ యొక్క బలహీనత. దాని ప్రాథమిక సూత్రాలచే దీవించబడడానికి గాను దాని చరిత్ర పూర్వగాథతో ఎరుకైనవారమై ఉండనక్కరలేదు! కాని ప్రకటనను ఒకరు చదివి, పఠించుతుండగా, ప్రత్యేకించిన చారిత్రక రెఫెరెన్సులు అది కలిగియున్నదన్న తీర్మానాన్ని తప్పించుకొనడం కష్టం. ఉదాహరణకు, 17వ అధ్యాయంలోని వేశ్య "భూరాజులనేలు ఆ మహా పట్టణమే" (18 వ.), అది ఏడు కొండలమీద కూర్చుండి (9 వ.). ఇది రోమును సూచిస్తుంది, అది ఏడు కొండలమీద కట్టబడింది. గనుక, ఈ సింబాలిక్ అప్రోచ్‌లో కొన్ని సవరింపులు అవసరం.

Frank Pack కూడ అదే తీర్మానానికి వచ్చి చేరుకున్నట్టున్నాడు. 1956లో, నేను తన ప్రకటన గ్రంథపు క్లాసును తీసికొన్నప్పుడు, సింబాలిక్ అప్రోచ్ మీద మేము దృష్టి నిలిపాం. తొమ్మిది సంవత్సరాల తరువాత అతడు ప్రకటన వ్యాఖ్యానాన్ని వ్రాసినప్పుడు, "ఆ గ్రంథం తన సొంత కాలంలో స్థిరంగా నాటుకుంది" అని మరియు "మొదటి శతాబ్దపు పూర్వ చరిత్రకు వ్యతిరేకంగా దానిని చూడడం ఎంతైనా అవసరం" అని ప్రెటరిస్ట్‌లతో అతడు తన నమ్మికను నొక్కి చెప్పాడు.[33]

## "జ్ఞాన యుక్తమైన" అప్రోచ్‌ను ఏరుకో

నేను అయిదవ అప్రోచ్‌ని చేర్చలేదు. కాని, నేను – ప్రతి ప్రాథమిక అప్రోచ్‌లో బలాలు, బలహీనతలు ఉన్నందున, పలు విధానాల్లో ఉన్న అతి శ్రేష్ఠమైన విధానాన్ని, పలు అప్రోచ్‌లలో ఉన్న శ్రేష్ఠమైనవాటిని ఏరుకొనడమే మార్గం. Leon Morris[34] వంటి పలు వ్యాఖ్యాన కర్తలు ఈ విధానాన్నే అనుసరించారు.[35] ఈ విధానానికి మంచి ఉదాహరణ నా ప్రియమైన వ్యాఖ్యానాలలో కనిపిస్తుంది: Ray Summers, *Worthy Is the Lamb*. Summers ప్రాథమికంగా ప్రెటరిస్ట్; అయితే నేడు దాని వర్తింపుయొక్క అవసరతను అతడు చూస్తాడు. గనుక సింబాలిక్ అప్రోచ్‌ని ప్రస్తుత కాలానికి అవసరతను అతడు చూస్తాడు, గనుక సింబాలిక్ అప్రోచ్ యొక్క ప్రథమ సూత్రాలను నేటి ప్రభావానికి కలపడానికి అతడు వినియోగిస్తాడు. "చరిత్ర పూర్వ చరిత్ర పద్ధతి" అని తన కాంబినేషన్

అప్రోచ్‌ని పిలుస్తాడు.[36] దానిని "ది ప్రెటరిస్టు/సింబాలిక్ వ్యూ" అని పిలువవచ్చు (అంటే, సింబాలిక్ కంటె ప్రెటరిస్టుపైన ఎక్కువ నొక్కి పలకడమైయుంటుంది).

మన స్టడీస్‌లో ఏ విధానాన్ని ఉపయోగిస్తాం? ఎక్కడ జీవిస్తున్నారు అనేదానితో నిమిత్తం లేకుండ, ఏ విద్యా పూర్వ చరిత్ర కలిగియున్నారో పట్టింపు లేకుండ సింబాలిక్ అప్రోచ్ ప్రజలకు ఎక్కువ యివ్వగలదని నేను నమ్ముతున్నాను. ఏదికాకపోయినా, గ్రంథం అర్థం చేసికొనడానికి చారిత్రక పూర్వగాథను గూర్చిన జ్ఞానము కొంత సహాయపడుతుందని నేను తలంచుతాను. గనుక నేను ఈ కలయికను చెప్పుతాను: "సింబాలిక్/ప్రెటరిస్టు వ్యూ" (అంటే, ప్రెటరిస్టుకంటె సింబాలిక్ పైన నొక్కి పలకడం).

నీవు ప్రకటన గ్రంథం చదవడాన్ని కొనసాగిస్తున్నప్పుడు, గ్రంథాన్ని హేండిల్ చేయడానికి నీ సొంత విధానాన్ని పెంపొందింపవచ్చు. నీవు అలా చేసినప్పుడు, నీవు సింబాలిక్ + ప్రెటరిస్ట్ విధానాలపై ఎక్కువగా ఆధారపడు, భవిష్యత్ కాల విధానాలన్ని విడిచిపెట్టు, కొనసాగే చరిత్ర విధానంలో కాలాన్ని – సెట్ చేసే పద్ధతుల అపాయాలను గమనించు.

"సెలెక్ట్ – వైజ్‌లీ అప్రోచ్" అనే పేరు నీవు పెట్టుకోగోరితే, "ఎక్‌లెక్‌టిక్" లేదా "సింక్రెటిస్ట్" వంటి పదాలను నీవు ఉపయోగించుకోవచ్చు, కాని 2 తిమోతి 2:15లోని సవాలు: "సత్య వాక్యమును సరిగా విభజించుటకు" లోబడే యథార్థమైన ప్రయాసలో దీన్ని నేను యిష్టపడుతున్నాను.

## ముగింపు

నీ స్నేహితునితో ప్రకటన గ్రంథాన్ని చర్చించడానికి నీవు ప్రయత్నం చేసియుంటే, సమాచారాన్ని అందించడంలో విసుగుదలను నీవు పొందియుండవచ్చు. ప్రతి ఒక్కరు వేరైన విధానాన్ని ఉపయోగించినందున ఈ ఫలితం కలిగియుండవచ్చు. "పిల్లి" అనేదాన్ని ఎలా స్పెల్ చేయాలి అనేదాని విషయంలో తెలుగు నిఘంటువు ఒకని యొద్ద, జెర్మనీ నిఘంటువు మరియొకడు ఉంచుకొని వాదించినట్లుంది. ఈ పాఠం నిన్ను ముంచివేయవచ్చు (బుధవారం సాయంకాలపు బైబిలు క్లాసులో నేను ఈ పాఠం చెప్పినప్పుడు, "నీవు నన్ను పోగొట్టుకున్నావు, డేవిడ్!" అని క్రొత్తగా క్రైస్తవుడైన వ్యక్తి అన్నాడు). సింబాలిక్ అప్రోచ్‌ని మనం ఎందుకు ఉపయోగిస్తున్నామో గ్రహించేవరకు దీన్ని మాటిమాటికి చదువు.

మనం స్టడీ చేసిన విధానాలను గూర్చి కడపటి గుర్తింపు చూద్దాం: ఆశ్చర్యంగొలిపే రీతిగా, నాలుగు విధానాలన్నిటికి ప్రాథమిక తీర్మానం ఒక్కటే: "చెప్పి చేసిన దానంతటి తరువాత, మనం దేవునికి నమ్మకంగా ఉంటే, మనం జయిస్తాం." నీశక్తి యంతటితో ఈ సత్యాన్ని చేపట్టు!

---

సూచనలు

[1]Aristotle *Politics* v. 4. [2]ప్రకటన దేవునిచే ప్రేరేపింపబడిందని నమ్మనివారు, గ్రంథాన్ని తమకిష్టమైన మార్గంలో సంధించారు: మొదటి శతాబ్దపు బాధలను చిత్రించే అనేకులు, ఆ కాలాన్ని దాటినట్టు లేదని గుప్తం చేస్తారు. ప్రకటన, –

తరువాత శతాబ్దంలో తెలియబడని రచయితచే వ్రాయబడినట్టు కొందరు చెప్తుతారు. ట్రూత్ ఫర్ టుడే పాఠకుల్లో ఎక్కువమంది దైవప్రేరేపితం నమ్ముతారు గనుక, విశ్వాసులు వెంబడించే నాలుగు విధానాలను మాత్రమే ఆలోచన చేద్దాం. [3]ప్రకటన ఎక్కువ భాగం యింకా భవిష్యత్తులో జరుగవలసిన సంఘటనలను భవిష్యత్ సిద్ధాంతవాదులంటారు. [4]క్రీస్తు "రాకడ"ను ప్రకటన తరుచుగా ఈ జీవితకాలంలో మనుష్యులు దేశములమీద జరిగే తాత్కాలిక తీర్పులలో సూచిస్తున్నందున, రెండవ రాకడతో దీన్ని తికమక చేయడమౌతుంది. క్రీస్తు చివరి రాకడ అనే పదాలను వారు యిష్టపడతారు. ఏదియేలాగున్నా, అపొ. 1:11 సందర్భంలో, రెండవ రాకడ అనేది దాదాపు సార్వత్రికంగా అంగీకరించబడుతుంది. నమ్మకమైన విశ్వాసులు బహుమానం పొందుతూ, దుష్టులు శిక్షింపబడునప్పుడు క్రీస్తు చివరి రాకడను యిందులో నేను ఉపయోగిస్తాను. [5]ప్రతి అప్రోచ్‌ని నేను చర్చించబోయేటప్పుడు, దానికి సంబంధించిన వేరే పేర్లను తెలుపుతాం. వారు చదువులో ఆలాటి పేర్లను ఎదుర్కొన్నవారికి సహాయార్థం ఈ పని చేస్తాను. "ఎస్కటాలజీ" అంటే "చివరి సంగతుల పఠనము" అని అర్థం. భవిష్యత్కాల విధానాన్ని కొన్నిసార్లు "ఎస్కటలాజికల్ వ్యూ" అని కూడ అంటారు. ఎందుకంటె ప్రకటన యుగాంతానికి సంబంధించిన సంగతులతో అక్కర కలిగియున్నదని చెప్పబడింది. [6]ప్రిమిలేనియలిజంలో ఈ రకాన్ని "డిస్పెన్‌స్షలిజం" అని పిలుస్తారు. నేటి ప్రిమిలేనిస్టుల్లో అనేకులు డిస్పెన్‌స్షలిస్టులే. [7]చివరి తీర్పు దుష్టులకేనని కొందరు ప్రిమిలేనియలిస్టులు ఉపదేశిస్తారు. [8]ఏడు సంఘములనేవి సంఘము యొక్క ఏడు యుగాలని కొందరు ప్రిమిలేనియలిస్టులు ఉపదేశిస్తారు. ప్రకటన గ్రంథం వ్రాసేటప్పుడు ఉన్న ఏడు నిజమైన స్థానిక సంఘాలేయనియు – అప్పటికి యిప్పటికి అవి మాదిరి సంఘాలని యితర ప్రిమిలేనియలిస్టులు గుర్తిస్తారు. [9]"Rapture" (మహాదానందం) అనేది లాటిన్‌లోనుండి వచ్చింది – "పైకెత్తబడి" అనేదాన్ని సూచిస్తుంది. ఈ పదాన్ని ప్రిమిలేనియనిస్టులు అటు నామవాచకం గాను, యిటు క్రియా వాచకంగాను ఉపయోగిస్తారు. యేసు తన ప్రజలను "కొనిపోతారని," మరియు వారు ఆయనతో మహాదానందంలో ఉంటారని వారంటారు. [10]C. I . Scofield, *The Holy Bible: Scofield Reference Edition* (New York: Oxford, 1917; new edition, 1967). నేను ఈ పద్ధతిని చర్చించేటప్పుడు, ఈ పద్ధతి ఉపయోగించే కొన్ని మూలాలను నేను సూచిస్తాను. ప్రకటనలో యితర రచనలు అందుబాటులో ఉన్నవారి సహాయం కొరకు–ఉపయోగింపబడిన విధానాలను గుర్తిస్తాను.

[11]Hal Lindsey, *The Late Great Planet Earth* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1970). [12]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 11. [13]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 32. [14]యేసు సిలువలో చనిపోయి ఉండే వారు కాదు – కాని యేసు రక్తం లేకుండ మనం రక్షింపబడలేమని కూడ యిది గుప్తం చేస్తుంది. [15]ప్రిమిలేనియలిజం అనే అంశం మీద యింకా సందేశం యివ్వబడితుంది. [16]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse),* The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 19. [17]ఫిలాసఫీ–ఆఫ్–హిస్టరీ వ్యూ లేక కాంటెంపరరీ హిస్టరీ వ్యూతో ఈ విధానాన్ని తికమక చేయకూడదు. ఈ పాఠంలో తరువాత ఈ పేర్లు చర్చించబడ్డాయి. [18]Albert Barnes, *Notes, Explanatory and Practical, on the Book of Revelation* (London: Knight & Son, 1852); Adam Clarke, *The New Testament,* vol. 2, *Romans to the Revelations* (Nashville: Abingdon Press, n.d.). [19]John T. Hinds, *A Commentary on the Book of Revelation,* New Testament Commentaries (Nashville: N.p., 1937; reprint, Nashville: Gospel Advocate Co., 1973). [20]ఈ పద్ధతి ప్రొటెస్టాంటు వారిచే విరివిగా ఉపయోగింపబడినా, ప్రొటెస్టాంటు సంస్కరణ ప్రకటనలోని క్రూర మృగమైనట్టు నిరూపించడానికి, ఈ పద్ధతిని కొన్ని కథోలిక్ వ్యాఖ్యానాలు కూడ ఉపయోగించాయి!

[21]"ఒక దినం = ఒక సంవత్సరం" అనే భావన కొన్ని లేఖన భాగాల్లోనే కన్పిస్తుంది, ఎక్కువ ప్రవచనపు సాహిత్యంలో కాదు (ఉదాహరణకు, యెషయా 7:8; యిర్మీయా 29:10; దానియేలు 9:24; మత్తయి 20:19లను చూడు). ఈ భావన ప్రకటనకు వర్తించునని సూచించడానికి ఆ గ్రంథంలో ఎక్కడా లేదు. (ఒకరోజు = ఒక సంవత్సరం అయితే, ప్రకటన 20:4కు అర్థం క్రీస్తు 360,000 సంవత్సరాలు పాలించునని గదా!) ఆలాటి భావన ప్రకటనలో ఉపయోగించబడినట్టు సూచించడానికి అపొకలిప్టిక్ సాహిత్యంతో అలాటిది ఏదీ సూచించదు. అపొకలిప్టిక్ సాహిత్యంలో సంఖ్యలు ఎలా ఉపయోగించబడ్డాయో తరువాత పాఠంలో చర్చించబడింది. [22]12వ అధ్యాయం మీద కామెంట్స్ తరువాత ఈ పుస్తకంలో చూడు. [23]Summers, 38. [24]పండితులు యిక్కడ లాటిన్ మాటను ఎందుకు ఉపయోగిస్తారో తక్కిన పద్ధతుల్లో ఎందుకు ఉపయోగించరో తెలియదు; పాండిత్యంలో యిది వింతగా ఉంటుంది. [25]Foy E. Wallace Jr., *The Book of Revelation* (Fort Worth, Tex.: Foy E. Wallace Jr. Publications, 1966). [26]"క్రీ.శ. 70 సిద్ధాంతపు"


ముఖ్యాంశం – క్రీ.శ. 70లో యెరూషలేము నాశనం చేయబడినప్పుడు క్రీస్తు రెండవ రాకడ వచ్చిందని చెప్పేదే ఈ తప్పుడు సిద్ధాంతము యొక్క చర్చ W. Terry Varner, *Studies in Bible Eschatology*, vol. 1లో కన్పిస్తుంది (Marietta, Ohio: Therefore Stand Publications, 1981). [27]Roberts, 16. [28]Harold Hazelip, *The Lord Reigns: A Survey of the Book of Revelation* (Abilene, Tex.: Herald of Truth, n.d.), iv. [29]ప్రెటరిస్టులమని చెప్పుకునేవారు కొంతవరకు ప్రకటన గ్రంథంపట్ల వారి విధానాన్ని మార్చుకున్నారు. ఉదాహరణకు, చివర కొన్ని అధ్యాయాలు తీర్పు దినము నిత్యత్వాన్ని గూర్చి మాట్లాడుతున్నట్టు ఎక్కువమంది నమ్ముతారు. ఆ మేరకు, వారు కఠినమైన ప్రెటరిస్టులు కారు. [30]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954).

[31]Hendriksen సింబాలిక్ స్కూలుకు చెందినవాడనడానికి రుజువు తన రచనలోని 56 పేజీలో తన ప్రతిపాదన 6ను చూడు. [32]Hendriksen రచనయొక్క 6వ అధ్యాయం పేరు "The Apocalypse Rooted in Contemporaneous Circumstances." (సమకాలికపు పరిస్థితుల్లో అపోకలిప్సే కూరుకొనిపోయింది.) [33]Frank Pack, *Revelation,* Part 1, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 16. [34]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987). [35]Hendriksen, Pack, and Roberts పలు విధానాలను కలిపినట్టు ముందుగానే ప్రస్తావించాం. [36]Summers, 45. "హిస్టారికల్–ప్రొఫెటిక్ అప్రోచ్" అనేది దీనికే ఉపయోగింపబడిన మరొక ప్రయోగం.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటన వ్యాఖ్యానించడానికి ఈ పాఠంలోని మొదటి భాగంలో యివ్వబడిన అవసరమైన రెండు సూత్రాలేవి?
2. ఈ పాఠం ప్రకారం, ప్రకటన గ్రంథానికి ఎన్ని ప్రాథమిక విధానాలున్నాయి?
3. మనం చదివిన మొదటి అప్రోచ్ ఏమి? నిర్వచించు.
4. అనేక సంవత్సరములుగా అందరి ఆదరణ పొందిన విధానమేది? పదాన్ని నిర్వచించు.
5. ఈ విధానంలోని "పటుత్వం," బలహీనతలను పేర్కొనుము.
6. మనం చదివిన రెండవ విధానమేమి? నిర్వచించు.
7. రెండవ పద్ధతి యొక్క బలాలను, బలహీనతలను పేర్కొనుము.
8. మనం చదివిన మూడవ విధానం (పద్ధతి) ఏది? నిర్వచించు.
9. మూడవ విధానపు బలాలను, బలహీనతలను పేర్కొనుము.
10. మనం చదివిన నాల్గవ విధానం ఏది? నిర్వచించు.
11. నాల్గవ విధానానికి (అప్రోచ్‌కి) ఉన్న యితర పేర్లేవి?
12. నాల్గవ విధానానికిగల బలాలను బలహీనతలను పేర్కొనుము.
13. నాల్గవ అప్రోచ్ వివరాలతోనా లేక మొత్తం మీద పటంతోనా ఎక్కువ అక్కర కలిగియుండేది?
14. ఈ వరుసలో ఏ విధానాల కలయికను ఉపయోగిస్తాం?




ప్రకటన గ్రంథ వ్యాఖ్యానానికి ప్రిమిలేనియలిస్టుల అవుట్‌లైను